**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : **విజయవాడ,**

**తేది : 27 జూన్, 2023.**

## ప్రతి పైసా ముందు పునరావాసానికే కేటాయించాలి
## పాదయాత్ర సందర్భంగా కుక్కునూరు బహిరంగ సభ
## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

పోలవరం ప్రాజెక్టులో నిర్వాసిత ప్రజలకు ముందుగా పునరావాసం కల్పించాలని ప్రతి పైసా ముందుగా పునరావాసానికే ఖర్చు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసిత ప్రాంతాల్లో చేపట్టిన పాదయాత్ర 8వ రోజు కుక్కునూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాదయాత్రను ఆదరిస్తున్న అన్ని వర్గాల ప్రజలు, పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. వరదలు సమయంలో తను ఇక్కడికి వచ్చానని మంచినీళ్ళ కోసం జనం పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూశానని అన్నారు. కష్టాల్లో తాగునీరు అందించలేని దుస్థితినీ ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు. సిపిఎం, ప్రజాసంఘాలు ఎంతో మంది దాతలు ప్రజలకు సహాయ సహకారాలు అందించారన్నారు. 36, 37 మీటర్ల ఎత్తుకే గత ఏడాది మొత్తం ఈ ప్రాంతమంతా మునిగిపోయిందన్నారు. కుక్కునూరు గత వరదలకు మునిగిపోయినప్పటికీ 45వ కాంటూరులో ఉంది అన్నారు. గత ఏడాది పునరావాస కేంద్రానికి వెళ్లినవారు ఇప్పటికీ తిరిగి రాలేదు అన్నారు. పోలవరం ప్రాజెక్టుపై పనికిమాలిన లెక్కలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ గ్రామం ఏ పరిస్థితుల్లో ఉందో కూడా చెప్పలేని దుర్భర పరిస్థితి ఏర్పడిందని.. వివాదాస్పద భూములు, రాళ్ల రప్పలు , రికార్డులలో లేని భూములు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తుదని మండిపడ్డారు.

మళ్లీ వరదలు వచ్చే అవకాశం ఉందని ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోతే ఈసారి ప్రజలు క్షమించరన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అని కేంద్రానిదే బాధ్యత అయినప్పటికీ తప్పించుకుంటుదన్నారు. మెడలు వంచాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కాళు పట్టుకుంటున్నట్టు వ్యవహరిస్తుదన్నారు. సమస్యలు పరిష్కారం కావాలి అంటే అంతా ఏకతాటిపై పోరాడాలన్నారు. పోరాడే వారికి మద్దతుగా నిలవాలన్నారు. వచ్చె నెల 4 తేదీన విజయవాడలో మహా ధర్నా జరగనుందని ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

## కేంద్రం నీచ నికష్టంగా కక్ష తీర్చుకుంటుంది
## ప్రత్యేక సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్

కేంద్రం నీచ నికష్టంగా ఏపీపై కక్ష తీర్చుకుంటుందని ప్రత్యేక సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ శ్రీనివాస్ అన్నారు. 25 ఎంపీ సీట్లు ఇస్తే మెడలు వంచుతానని చెప్పిన ఈ రాష్ట్ర ప్రభుత్వం గత వరదలకు 20 రోజులకు పైగా ప్రజలు గుట్టలపై ఉన్నారన్నారు. ప్రజల్లో చైతన్యం రావాలని పేర్కొన్నారు. నిర్వాసితులను ముంచి పోలవరం ఫలాలు పొందేందుకు తాము సిద్ధంగా లేమన్నారు. ఈ ప్రభుత్వం దిక్కుమాలిన విధానంతో ముందుకు సాగుతుంది అన్నారు. 4న జరిగే సభకు అందరూ రావాలని అన్నారు. మీరు మద్దతు ఇవ్వకపోతే భవిష్యత్ తరాలకు నష్టం చేకూర్చిన వారు అవుతారని హెచ్చరించారు. గతంలో కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ దగ్గరికి వెళితే నిధులు ఇవ్వడం కుదరదని తెలిపారన్నారు. ఆర్థిక మంత్రిగా ఆమె అనర్హురాలని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య టిడిపి నాయకులు మునిశెట్టి నాగేంద్ర సిపిఐ నాయకులు లక్ష్మయ్య జనసేన నాయకులు దేవేంద్ర పలువురు మాట్లాడారు.

J. Jayeram

**(జె.జయరాం)**
ఆఫీసు కార్యదర్శి